జ్వాల
# దశ
నిజం.. నిర్భయంగా..

WWW.
DASHANEWS
.COM
ఆదివారం
04 01 2026
సంపుటి 1 సంచిక 44
పేజీలు : 04
RNI :
TGTEL/25/A4195



## రిపోర్టర్లకు ఆహ్వానం..

జర్నలిజంలో సత్తా చాటేందుకు
సరైన వేదిక కోసం ఎదురుచూస్తున్నారా? అయితే..
ఉమ్మడి హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలతో పాటు
GHMC పరిధిలో డివిజన్ల వారీగా విలేకరులకు ఇదే
జ్వాల దశ దినపత్రిక ఆహ్వానం.

అర్హతలు:
- ఫీల్డ్లో తిరిగి వార్తలు సేకరించే సామర్థ్యం
- సమాజ సమస్యలను నేరుగా వెలికి తీసే ధైర్యం
- నిజాన్ని నిర్భయంగా రాయగల నిబద్ధత

అనుభవం ఉన్న వారితో పాటు కొత్తగా
జర్నలిజం రంగంలోకి రావాలనుకునే ఔత్సాహికులకు
అవకాశం ఇవ్వడానికి జ్వాల దశ సిద్ధంగా ఉంది.

రిపోర్టర్గా పనిచేయాలనుకునే అభ్యర్థులు మరిన్ని వివరాల కోసం బ్యూరో ఇంచార్జ్ను సంప్రదించవచ్చు. .
(వాట్సాప్లో సంప్రదించండి)
7337 54 6647
9848 28 8850

జ్వాల దశ
నిజం.. నిర్భయంగా..




## ప్రజల మనసుల్లోకి దూసుకెళ్తున్న "దశ"

వివరాలు 2లో



## సావిత్రిబాయి పూలే జయంతి.. టీచర్లకు సన్మానం

వివరాలు 3లో



## సూర్యాపేట జిల్లా కేంద్రంలో జాగృతి జనంబాట

వివరాలు 4లో

## కోడిపందాల స్థావరంపై టాస్క్ ఫోర్స్ దాడి



**దశ, భద్రాద్రి కొత్తగూడెం:** బూర్గంపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని రాజీవ్ నగర్ శివార్లలో కోడిపందాల స్థావరంపై శనివారం భద్రాద్రి జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి చేసి 9 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. విశ్వసనీయ సమాచారంతో కోడిపందాల స్థావరంపై దాడి చేసి నిందితుల వద్ద నుండి 17 వేల రూపాయలు, 8 సెల్ ఫోన్లు, 8 బైకులతో పాటు పందాలకు ఉపయోగించిన ఏడు కోళ్లను,12 కత్తులను స్వాదీనం చేసుకున్నట్లు టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రమాకాంత్ వివరాలను తెలిపారు. పట్టుబడిన నిందితులను బూర్గంపాడు పోలీసులకు అప్పగించి వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గంజాయి అక్రమ రవాణా, పేకాట, కోడిపందాలు, బెట్టింగులు వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# జనవరిలోనే మున్సిపోల్స్

రాష్ట్ర ఎన్నికల సంఘం సర్కార్ ఏర్పాట్లపై సన్నద్ధం
వచ్చే నెల 3వ తేదీ నుంచి సీఎం జిల్లాల పర్యటన
ఎలక్షన్ క్యాంపెయిన్ చేయనున్న రేవంత్ రెడ్డి
పార్టీ సింబల్ పై ఎన్నికలు కావడంతో కాంగ్రెస్ నేతలు అలర్ట్
త్వరలో పీసీసీ మీటింగ్.. ఇన్ ఛార్జీల నియామకం



**దశ, హైదరాబాద్**

రాష్ట్రంలో మరోసారి ఎన్ని కల నగారా మోగనుంది. ఇటీవల గ్రామ పంచాయతీ ఎన్నికలు ముగియగా..ఇక మున్సిపల్ ఎలక్షన్ రంగం సిద్ధమైంది. సంక్రాంతి తర్వాతే ఎప్పుడైనా షెడ్యూల్ విడుదల చేసే అవకాశం ఉందని సమా చారం. అందుకు అను గుణంగా రాష్ట్ర ప్రభుత్వం, మరోవైపు ఎన్నికల సంఘం కసరత్తు వేగం చేసింది. మున్ని పల్ ఎన్నికల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రచారం చేయ నున్నారు. గతంలో మున్సిపాలిటీ ఎలక్షన్ ముఖ్యమంత్రులు ప్రచారం చేసిన చరిత్ర ఉండటంతో అదేవిధంగా ఇప్పుడు కూడా ప్రచారం చేయాలని నిర్ణయించారు. ఫిబ్రవరి 3వ తేదీ నుంచి ఎన్నికల ప్రచారం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించారు. దీనిలో భాగంగా పాల మూరు జిల్లా నుంచి ప్రచారానికి శ్రీకారం చుట్టనున్నారు. ఇందులో భాగంగా

..మిగత 2వ పేజీలో →



## కొండగట్టు నాకు పునర్జన్మనిచ్చింది: పవన్

**దశ, జగిత్యాల:** ఏపీ ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ జగిత్యాల జిల్లా కొండగట్టు ఆంజనేయ స్వామిని శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. రూ. 35.19 కోట్ల తిరుమల తిరుపతి దేవస్థానం నిధులతో భక్తుల వసతి కోసం 96గదుల ధర్మశాల, దీక్ష విరమణ మండప నిర్మాణానికి పవన్ కళ్యాణ్ భూమి పూజ చేశారు. పవన్ కళ్యాణ్ తోపాటు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, తెలంగాణ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ. కొండగట్టు అంజన్న అంటే నాకు సెంటిమెంట్. అంజన్న ఆశీస్సులతోనే ప్రమాదం నుంచి బయటపడ్డ కొండగట్టు నాకు పునర్జన్మనిచ్చింది. గతంలో జరిగిన విద్యుత్ ప్రమాదం నుంచి నేను ఎలా బయటపడ్డానో ఇప్పటికీ ఆశ్చర్యం కలిగిస్తోంది. కొండగట్టు అభివృద్ధికి నా వంతు సాయం చేస్తానని పవన్ అన్నారు. గతంలో దర్శనానికి వచ్చిన ప్పుడు దీక్ష విరమణకు మండపం, సత్రం కావాలని కోరారు. తిరుమల తిరుపతి దేవస్థానం సభ్యులు, తెలంగాణ నాయకులు అందరి సమష్టి కృషితోనే ఇది సాధ్యమైంది. అంజన్న ఆశీస్సులతో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామని పవన్ అన్నారు. గిరి ప్రదక్షిణ అంశాన్ని నా దృష్టికి తెచ్చారు. కొండగట్టు గిరి ప్రదక్షిణకు సహాయం చేస్తామని పవన్ కళ్యాణ్ చెప్పారు. ఈ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పవన్ కళ్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు. రేవంత్ రెడ్డి పూర్తిగా సహకరిస్తున్నారని, ఆంజన్న ఆశీస్సులు ఆయనకు ఉండాలని పవన్ పేర్కొన్నారు.



## మెరుగైన బోధనతోనే ఫలితాలు

### విద్యార్థులల్లో సామాజిక రుగ్మతలను తొలగించేందుకు టీచరర్లు కృషి చేయాలి: జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

**దశ,ఇబ్రహీంపట్నం:** దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతినీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించిన నేపథ్యంలో శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉత్తమ మహిళ ఉపాధ్యాయుల దినోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సావిత్రి బాయి జయంతిని మహిళా ఉపాధ్యాయుల దినోత్సవంగా జరుపుకుంటున్నామని, దేశంలోనే తొలి మహిళ ఉపాధ్యాయురాలిగా, సంఘ సంస్కర్తగా సావిత్రిబాయి అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ప్రైవేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన బోధనను అందించి ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని, అందుకు మీరంతా కృషి చేయాలని, నాణ్యమైన విద్యను అందించాలని అన్నారు. ఉత్తమ మహిళా ఉపాధ్యాయులుగా ఎంపికైన మీరంత ఇంకా బాధ్యతతో విద్యను అందించాలని అన్నారు. అనంతరం ఎంపిక చేసిన 13 మంది ఉత్తమ మహిళా ఉపాధ్యాయులను కలెక్టర్ శాలువా, పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సుసిందర్ రావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద అంబర్‌పేటలో భారీ లేఅవుట్ కుంభకోణం..

### నిబంధనలకు విరుద్ధంగా నాలా, నక్షా బాట కబ్జాపై సీఎం, హైడ్రాకు ఫిర్యాదు



**దశ, పెద్ద అంబర్‌పేట:** పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నంబర్లు 103 నుండి 159P మధ్యలో ప్రైవేట్ డెవలపర్లు చేపట్టిన ఒక భారీ వెంచర్‌లో నిబంధనల ఉల్లంఘనలు జరుగుతున్నాయని, దీనివల్ల ప్రభుత్వ ఆస్తులకు, పర్యావరణానికి భారీ నష్టం వాటిల్లుతోందని అడ్వకేట్ పిల్లి శ్రీనివాస్ యాదవ్ ఆరోపించారు. ఈ మేరకు ఆయన శనివారం ముఖ్యమంత్రికి, హైడ్రా కమిషనర్‌కు, HMDA అధికారులకు లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు. HMDA నిబంధనల ప్రకారం ఒక ఎకరాకు గరిష్టంగా 2750 చదరపు గజాల ప్లాట్ ఏరియా మాత్రమే చూపించాలి. కానీ సదరు డెవలపర్లు తప్పుడు లెక్కలతో 2950 చదరపు గజాలు చూపిస్తూ, పబ్లిక్ యుటిలిటీ కోసం వదలాల్సిన ఖాళీ స్థలాన్ని అక్రమంగా కాజేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దశాబ్దాల కాలంగా ఉన్న సహజ సిద్ధమైన 'నాలా'ను పూడ్చివేసి దానిపై సెప్టిక్ ట్యాంక్ నిర్మించారని, అలాగే A1 బేకరీ నుండి బ్యాంక్ కాలనీకి వెళ్లే చారిత్రాత్మక "నక్షా బాట" ను అక్రమంగా ఆక్రమించి రోడ్డు వెడల్పును తగ్గించారని తెలిపారు. ఈ అక్రమాలపై స్థానిక అధికారులకు, డి,సి రవీందర్ రెడ్డి ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా డెవలపర్లతో కుమ్మక్కై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. నాలా కబ్జా చేయడం వల్ల వర్షాకాలంలో చుట్టుపక్కల ఉన్న 10 కాలనీలు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉందని, తక్షణమే హైడ్రా అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజల ప్రయోజనాలను కాపాడటమే ధ్యేయంగా ఈ పోరాటం చేస్తున్నామని, విజిలెన్స్ విభాగం ద్వారా సమగ్ర విచారణ జరిపి దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్.. 12 మంది మావోయిస్టులు మృతి

**దశ, ఛత్తీస్‌గఢ్:** మావోయిస్టు పార్టీకి భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో శనివారం ఉదయం జరిగిన ఎన్‌కౌంటర్‌లో 12 మంది మావోయిస్టులు మరణించారు.కిష్టారం అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఘటనలో 12 మంది మావోయిస్టులు మృతిచెందారు. మృతిచెందిన వారిలో కుంట ఏరియా కార్యదర్శి మంగడు మృతిచెందినట్లు తెలిసింది. ఘటనాస్థలిలో ఏకే 47, ఇన్సాస్ రైఫిల్స్, ఇతర ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మరోవైపు బీజాపూర్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మావోయిస్టులు మరణించారు.

## ఈగల్ టీంకు చిక్కిన జమ్మలమడుగు ఎమ్మెల్యే కుమారుడు.

**దశ, హైదరాబాద్:** డ్రగ్స్, ఇతర మాదకద్రవ్యాల వ్యాప్తిని అరికట్టేందుకు ఏర్పాటు చేసిన ఈగల్ టీమ్.. ఇప్పటివరకూ ఎన్నో డ్రగ్స్ రాకెట్లను చేధించింది. ఎంతో మందిని డ్రగ్స్ కేసులో అరెస్ట్ చేసింది. తాజాగా డ్రగ్స్ కేసులో ఎమ్మెల్యే కుమారుడిని అరెస్ట్ చేసింది. ఈగల్ టీం. డగ్స్ తీసుకుంటూ జమ్మలమడుగు ఎమ్మెల్యే కుమారుడు పోలీసులకు చిక్కాడు. హైదరాబాద్ నార్సింగిలో జరిగిన తనిఖీల్లో ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి కుమారుడు సుధీర్ రెడ్డి పోలీసులకు దొరికిపోయాడు. సుధీర్ రెడ్డికి డ్రగ్స్ టెస్ట్ నిర్వహించగా.. పాజిటివ్‌గా తేలింది. దీంతో సుధీర్‌ని అరెస్ట్ చేసిన పోలీసులు అతడిని డీఅడిక్షన్ సెంటర్‌కు తరలించారు. అతడితో పాటు మరొకరు కూడా పోలీసులకు చిక్కాడు. గతంలో రెండుసార్లు డ్రగ్స్ తీసుకుంటూ సుధీర్ దొరికిపోవడం గమనార్హం.



# సూర్యాపేటలో కవిత జనంబాట

**దశ సూర్యాపేట ప్రతినిధి :** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో పర్యటించారు శుక్రవారం సాయంత్రం జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ నుండి ఇంటిగ్రేటెడ్ మార్కెట్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కోట్ల రూపాయల నిధులు వెచ్చించి నిర్మాణం చేపట్టినప్పటికీ కూరగాయల వ్యాపారస్తులకు, మటన్ వ్యాపారస్తులకు ఉపయోగం లోకి తేవడంలో అధికార ప్రతిపక్ష పార్టీలు విఫలమయ్యాయని అన్నారు. ఈ సందర్భంగా మార్కెట్లో కూరగాయల వ్యాపారస్తులతో మాట్లాడి ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను సందర్శించారు. కవిత రాక సందర్భంగా దారిపొడవునా ప్రజలు నీరాజనం పలికి, కవితతో పోటీ పడు సెల్ఫీలు దిగారు.

# జనవరిలోనే మున్సిపోల్స్

మొదటి పేజీ తరువాయి

జడ్చర్లలో ప్రచారం ప్రారంభిస్తారు. అక్కడ జరిగే బహిరంగ సభలో మాట్లా డుతారు. అలాగే ముఖ్యమంత్రి రాష్ట్ర వ్యాప్తంగా ఆరు,ఏడు ఉమ్మడి జిల్లాల్లో పర్యటించనున్నారని సమాచారం. ఇందుకోసం ప్రాథమిక కసరత్తు కూడా ప్రారంభించారు. సర్పంచ్ ఎన్నికలు, ఇప్పుడు జరిగే మున్సిపాలిటిల్లో రెండింటి లోనూ తక్కువ సీట్లు వస్తే ఎమ్మెల్యేలపై మరింత కఠినంగా వ్యవహరించాలని, రాబోయే ఎన్నికల్లో వారికి ఎమ్మెల్యే టిక్కెట్టు కట్ చేయడంపై ఈ ఎన్నికల ద్వారా కొంత వరకు ఒక అంచనాకు రావచ్చని విశ్లేషిస్తున్నారు. అధికార పార్టీలోకి రావాలని, తాము అన్ని చూసుకుంటామంటూ వారికి భరోసా కల్పిస్తూ పార్టీలో చేర్చుకోవడానికి సిద్ధమవుతున్నారు. బీఆర్ఎస్ నుంచి చేరికలు ప్రో త్సహిం చడం ద్వారా ఆ పార్టీని ఖాళీ చేయడం పార్టీలో మిగిలిన వారి ఆత్మస్లైర్యం దెబ్బతింటుందని, బలమైన అభ్యర్థులు కాంగ్రెస్ పార్టీ వారే ఉంటే గెలుపు సులువు అవుతుందని అంచనా వేస్తున్నారు. అయితే ఈ నెల 28వ తేదీ నుంచి మేడారం జాతర ప్రారంభంకానుంది. నాలుగు రోజుల పాటు జాతర ఉండనుంది. అయితే ఈ జాతరకు ముందే ఎన్నికల షెడ్యూల్ వచ్చే అవకాశం ఉందని, జాతర ఉన్నా.. ముందుకు వెళ్లే చాన్స్ ఉందని కాంగ్రెస్ నాయకులు గుర్తుచేస్తున్నారు. ఈనెల 10వ తేదీ వరకు వార్డుల వారిగా ఓటరు జాబితా ఖరారు కానుంది. ఆ తర్వాత పోలింగ్ కేంద్రాలను ఖరారు చేయడానికి షెడ్యూల్ విడుదల చేయనున్నారు. ఆలోగానే డెడికేటెడ్ కమిషన్ నివేదిక తెప్పించుకొని కేబినెట్ ఆమోదించనుంది. ఆ తర్వాత మేయర్, చైర్మన్ల రిజర్వేషన్లను ఖరారు చేస్తారు. జిల్లా కలెక్టర్లు వార్డుల రిజర్వేషన్లు ఓకే చేసి ఆ జాబితాను ఎన్నికల సంఘానికి అందిస్తారు. అనంతరం ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేయనుంది.

### ఇన్ ఛార్జి మంత్రులదే బాధ్యత:

మున్సిపల్ఎన్నికల్లో అన్ని స్థానాల్లో గెల వడంలో భాగంగా గెలుపు బాధ్యతలను సీఎం రేవంత్ రెడ్డి ఇన్ ఛార్టీల మంత్రులకు అప్పగించారు.ఈ విషయాన్ని ఇప్పటికే ఆయన మంత్రులతో జరిగిన సమా వేశంలో ప్రకటించారు.ఈ నేపథ్యంలో ఆయా జిల్లాల ఇన్ ఛార్జీ మంత్రులు అసెంబ్లీ సమావేశాల తర్వాత ఎమ్మె ల్యేలతో సమావేశాలు నిర్వహించాలని సూచనలు చేశారు.ఎమ్మెల్యేల సమా వేశంలో స్పష్టమైన లక్ష్యాలు ఇవ్వనున్నారు.చేరికలు, స్థానికంగా ఉన్న మున్సిపాలిటీల అభివృద్ధి పనులు,ఇంకా ఏమైనా పెండింగ్ పనులు,ఇందిరమ్మ ఇళ్లు తదితర వాటి గురించి స్పష్టత ఇవ్వ నున్నారు. అసెంబ్లీ సమావేశాల తర్వాత మున్సిపాలిటీల్లో ప్రారంభోత్సవాలు,శంకు స్థాపనలు చేయనున్నారు. అసెంబ్లీ సమావేశాల అనంతరం పట్టణాల్లో మున్సిపల్ ఎన్నికల హడావుడి మొదలుకానుంది.

# మళ్లీ మొదటికి...




## మెట్రో రైల్ టేకోవర్లో ట్రాన్సాక్షన్ అడ్వైజర్ ఎంపిక సమస్య...

## ఐడీబీఐకి ఆ అర్హత లేకపోవడంతో కొత్త కంపెనీ కోసం వెతుకులాట

## ఒక అడుగు ముందుకు, రెండు అడుగులు వెనక్కు అన్నచందంగా మెట్రోను టెకోవర్

**దశ, హైదరాబాద్:** రేవంత్ రెడ్డి ప్రభుత్వపు అలసత్వం అధికారుల నిర్లక్ష్యం ఎంత దారుణంగా ఉన్నాయో చెప్పేందుకు ఇదొక తాజా ఉదాహరణ. హైదరాబాద్ మెట్రో రైల్‌ను ఎల్ అండ్ టీ నుండి రూ 15,000 కోట్లకు కొనుగోలు చేస్తామని ఆర్భాటంగా ప్రకటించి నాలుగు నెలలు గడచినా, ఈ వ్యవహారం ఒక అడుగు ముందుకు, రెండు అడుగులు వెనక్కు అన్నచందంగా తయారైంది. తాజాగా ఈ టేకోవర్‌ను దగ్గరుండి జరపడానికి టెండర్ వేసి మరీ ఎంపిక చేసిన ట్రాన్సాక్షన్ అడ్వైజర్ ఐడీబీఐ క్యాపిటల్, సంస్థకు మెట్రో రైల్, లేదా మామూలు రైల్వే టెక్నాలజీని సాంకేతికంగా మదింపు చేసే అనుభవం కానీ సామర్థ్యం కానీ లేవని తెలిసింది. దీంతో తలపట్టుకున్న అధికారులు ఈ అంశాల్లో పూర్వ అనుభవం ఉన్న మరొక కన్సల్టెంట్ కోసం వెతుకులాట మొదలుపెట్టారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూడు నెలల్లో ఎల్&టీ టేకోవర్ చేస్తాం అని నాలుగు నెలల క్రితం బీరాలు పలికినా, నిజానికి ఇప్పుడు కొత్త ట్రాన్సాక్షన్ అడ్వైజర్‌ను ఎన్నిక చేసే ప్రక్రియనే మరో ఆరునెలలు పట్టే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఎల్ & టీ సంస్థ ఎన్నో ఒప్పందాలు కుదుర్చుకుందని, అవన్నీ సరిగ్గా అధ్యయనం చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం టేకోవర్ చేస్తే, ఆ తరువాత లీగల్ సమస్యలు తలెత్తే అవకాశం ఉందని మెట్రో ఉన్నతాధికారులు చెబుతున్నారు. మెట్రోను టెకోవర్ చేయడానికి రూ 15,000 కోట్ల డబ్బు కావాలని. అసలే ఆర్థిక పరిస్థితి సరిగ్గాలేని ఈ సమయంలో అంత డబ్బును సమకూర్చుకోవడం కూడా కష్టమేనని ఆర్థికశాఖ అధికారులు అంటున్నారు. ఎల్ & టీ సంస్థకు లీజుకు ఇచ్చిన 200 ఎకరాల భూమి, షాపింగ్ మాల్స్ అన్నీ తెగనమ్మి మెట్రో రైల్‌ను కొందాం అనే ప్లాన్‌లో రేవంత్ ప్రభుత్వం ఉన్నట్టు తెలుస్తోంది. రెండేళ్లుగా రేవంత్ ప్రభుత్వ నిష్క్రియాపరత్వంతో నూతన మెట్రో రైల్ నిర్మాణ ప్రణాళికలు అన్నీ ఆగిపోవడంతో నగర ప్రజలు ట్రాఫిక్ జాంలతో నరకం చవి చూస్తున్నారు.



# వటపత్రశాయిగా యాదగిరీశుడు

## ఐదోరోజు ఘనంగా అధ్యనోత్సవాలు - నేటితో ఉత్సవాలు పరిసమాప్తం

**దశ, యాదగిరిగుట్ట:** యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో అధ్యయనోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. శనివారం ఐదోరోజు ఉదయం ఆలయంలో నిత్యారాధనలు, దివ్య ప్రబంధ పారాయణాల నడుమ వైభవంగా సాగాయి. అనంతరం స్వామివారిని శ్రీవటపత్రశాయిగా అలంకారించారు. సన్నాయి వాయిద్యాలు, మేళతాళాల నడుమ భక్తుల దర్శనార్థం ఆలయ తిరువీధుల్లో ఊరేగించారు. ఆలయ ప్రధానార్చకుడు, ఉప ప్రధానార్చకుడు, అర్చకులు, వేద పండితుల ఆధ్వర్యంలో పాంచరాత్ర ఆగమశాస్త్ర రీత్యా వేడుకలు జరిగాయి. సాయంత్రం ఆలయంలో నిత్యారాధనల అనంతరం స్వామివారిని వైకుంఠనాథుడిగా అలంకరించారు. భక్తుల దర్శనార్థం మాడవీధుల్లో ఊరేగించారు. భక్తులు, ఆలయ అధికారులు, సిబ్బంది స్వామివారిని దర్శించుకున్నారు. శ్రీవైకుంఠనాథుడి (పరమపద ఉత్సవం) అలంకార విశిష్టతను వేదిపండితులు భక్తులకు వివరించారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా హైదరాబాద్‌కు చెందిన ఆమని ఆధ్యాత్మిక సంగీతాలయ బృందం, జే.ఎస్. గిరిజాకుమారి బృందం నిర్వహించిన సంగీత కచేరి అలరించింది.

## యూట్యూబర్ అన్వేష్ చుట్టూ

# బిగుస్తున్న ఉచ్చు!

**దశ, హైదరాబాద్:** నమస్తే ఫ్రెండ్స్. నాపేరు అన్వేష్. నేను ప్రపంచ యాత్రికుడిని. వెల్కమ్ టు మై ఛానల్ నా అన్వేషణ. నా కళ్లతో మీకు చూపిస్తాను ప్రపంచాన్ని' అంటూ ప్రపంచ దేశాల్లో వింతలు, విశేషాల గురించి వివరించే యూట్యూబర్ అన్వేష్ చుట్టూ ఉచ్చు బిగుస్తోంది. ఇప్పటికే వరుస వివాదాలు, క్షమాపణలు, సబ్‌స్క్రైబర్ల సంఖ్య భారీ పడిపోయింది.


ఈ క్రమంలో గరికపాటిపై యుద్ధం అంటూ మరో వివాదంలో చిక్కుకున్న అన్వేష్‌పై తెలంగాణ మహిళా కమిషన్‌కు పలు ఫిర్యాదులు అందినట్లు తెలుస్తోంది. ఆ ఫిర్యాదుల్లో మహిళలపై అవమానకరంగా, అసభ్యంగా వ్యాఖ్యలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. మహిళలను వస్తువుల్లా చూపిస్తూ కంటెంట్‌ను ప్రసారం చేశాడని బాధితులు కమిషన్ దృష్టికి తీసుకువచ్చినట్లు సమాచారం. ఆ ఫిర్యాదులపై.. సమాజంలో నైతిక విలువలు, సామాజిక సమతుల్యతకు భంగం కలిగించేలా ఈ వీడియోలు ఉన్నాయని కమిషన్ అభిప్రాయపడింది.

సంబంధిత వీడియోల లింకులు, ఖాతా వివరాలను సేకరించింది. భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా అభ్యంతరకర వ్యాఖ్యలు చేసినట్లు కూడా కమిషన్ గుర్తించింది. . అందుకే ఈ కేసును జాతీయ మహిళా కమిషన్ (NCW)కు పంపినట్లు తెలంగాణ మహిళా కమిషన్ వెల్లడించింది. మహిళల గౌరవాన్ని కాపాడటంలో, బాలల హక్కులను రక్షించడంలో ఇలాంటి చర్యలు అత్యవసరమని కమిషన్ పేర్కొంది.

## సినిమా కబుర్లు

# 'లెనిన్' ఫస్ట్ సింగిల్ ప్రోమో రిలీజ్

అఖిల్ అక్కినేని, భాగ్యశ్రీ బోర్సే జంటగా నటిస్తున్న సినిమా 'లెనిన్'. మురళీ కిషోర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా సమ్మర్‌లో విడుదల కానుంది. ప్రమోషన్స్ లో భాగంగా 'వారేవా వారేవా' అనే ఫస్ట్ సింగిల్ ప్రోమోని రిలీజ్ చేశారు. తమన్ స్వరపరిచిన ఈ మెలోడీ పాట శ్రోతలను ఆకట్టుకుంటోంది. శ్వేతా మోహన్, జుబిన్ కలిసి పాడిన ఈ గీతాన్ని అనంత శ్రీనివాస్ రచించారు. ఫుల్ సాంగ్ లిరికల్ వీడియో జనవరి 5న విడుదల కానుంది. అఖిల్ అక్కినేని హీరోగా నటిస్తున్న 'లెనిన్' మూవీ అప్డేట్ కోసం అభిమానులు కళ్లు కాయలు కాచేలా ఎదురు చూస్తున్నారు. గతేడాది ఏప్రిల్ లో అఖిల్ బర్త్ డే సందర్భంగా ఫస్ట్ లుక్, టైటిల్ గ్లింప్స్ రిలీజ్ చేశారంటే.. ఆ తర్వాత మళ్లీ మరో ప్రమోషనల్ కంటెంట్ బయటకు రాలేదు. దీంతో ఫ్యాన్ కాస్త డిజప్పాయింట్ అవుతున్నారు. అయితే కొత్త సంవత్సరం సందర్భంగా మేకర్స్ ప్రమోషన్స్ షురూ చేశారు. ఫస్ట్ సింగిల్ ను రిలీజ్ చేయడానికి రెడీ అయ్యారు. 'లెనిన్' మూవీ ఫస్ట్ సాంగ్ ను లాంచ్ చేయనున్నట్లు చిత్ర బృందం న్యూ ఇయర్ కానుకగా ప్రకటించింది. 'వారేవా వారేవా' అనే ఈ పాటను జనవరి 5వ తేదీన విడుదల చేయనున్నట్లు చెప్పారు. అయితే అంతకంటే ముందుగా తాజాగా సాంగ్ ప్రోమోని రిలీజ్ చేశారు. ''హే ఇన్నావా ఇన్నావా.. కన్నెపిల్లేమందో విన్నావా.. వవ్వా వవ్వా వారేవా.. హే ఉన్నావా ఉన్నావా.. భద్రంగా భూమ్మీదే ఉన్నావా.. వవ్వా వవ్వా రేవా వారేవా..'' అంటూ సాగిన ఈ పాట సంగీత ప్రియులను విశేషంగా ఆకట్టుకుంటోంది.'వారేవా వారేవా' పాటకు ఎస్. తమన్ బ్యూటిఫుల్ మెలోడీ ట్యూన్ కంపోజ్ చేశారు. శ్వేతా మోహన్, జుబిన్ కలిసి వినసొంపుగా ఆలపించారు. గీత రచయిత అనంత శ్రీనివాస్ ఈ గీతానికి సాహిత్యం అందించారు. జాతర నేపథ్యంలో అఖిల్, భాగ్యశ్రీ బోర్సేలపై ఈ సాంగ్ చిత్రీకరించినట్లు తెలుస్తోంది. ప్రోమో వరకూ వినడానికి బాగానే ఉంది.. విన్న వెంటనే ఎక్కేసేలాగా ఉంది. ఫుల్ సాంగ్ లిరికల్ వీడియోని జనవరి 5న సాయంత్రం 5 గంటలకు విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం తెలిపింది.




## న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌కు టీమిండియా స్క్వాడ్...

# శ్రేయాస్ రీ ఎంట్రీ, నితీష్‌కు మళ్లీ ఛాన్స్..

**దశ, హైదరాబాద్:** న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌కు టీమిండియా స్క్వాడ్ వచ్చేసింది. దేశవాళీ క్రికెట్‌లో అదరగొట్టినా కొందరికి మొండిచేయే మిగిలింది. రుతురాజ్ గైక్వాడ్‌కు మరోసారి నిరాశే. హార్దిక్, బుమ్రాలకు రెస్ట్. పంత్‌ను బ్యాకప్ కీపర్‌గా తీసుకున్నారు. శ్రేయాస్ అయ్యర్ వైస్ కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. కొత్త మొహాలకు చోటు దక్కలేదు. వరుసగా విఫలమవుతున్నా నితీష్ కుమార్ రెడ్డికి సెలెక్టర్లు మరోసారి అవకాశం ఇచ్చారు. అవకాశం కోసం ఎదురుచూస్తున్న షమీకి మళ్లీ నిరాశే మిగిలింది. అసలు స్క్వాడ్ వివరాలు ఇవిగో! న్యూజిలాండ్‌తో జరగనున్న వన్డే సిరీస్‌కు టీమిండియా స్క్వాడ్‌ను బీసీసీఐ ప్రకటించింది. ఆఖరి నిమిషం వరకు ఏ ప్లేయర్‌కి ఛాన్స్ ఇస్తారో? ఎవరికి హ్యాండ్ ఇస్తారో అన్న ఉత్కంఠ అందరిలోనూ నెలకొంది. అయితే, దేశవాళీ క్రికెట్‌లో రాణించిన ప్లేయర్లకు మాత్రం మొండిచేయే మిగిలింది. సౌతాఫ్రికా సిరీస్‌లో సెంచరీ చేసిన రుతురాజ్ గైక్వాడ్‌కు మరోసారి నిరాశే ఎదురైంది. మొత్తం 15 మందితో కూడిన జట్టులో కొత్త మొహాలు ఎవ్వరికీ అవకాశం ఇవ్వలేదు. హార్దిక్ పాండ్యా, జస్ప్రీత్ బుమ్రాలకు రెస్ట్ ఇచ్చారు. రిషభ్ పంత్ విషయంలో ఆఖరి వరకు తర్జనభర్జన పడ్డ సెలెక్షన్ కమిటీ సంజు శాంసన్‌ని తీసుకుంటుందని అందరూ అనుకున్నారు. కానీ, వన్డే వరల్డ్ కప్‌ను దృష్టిలో ఉంచుకుని పంత్‌నే బ్యాకప్ వికెట్ కీపర్‌గా సెలెక్ట్ చేశారు. మెయిన్ వికెట్ కీపర్‌గా కేఎల్ రాహుల్ పేరునే బీసీసీఐ సెలెక్షన్ కమిటీ ప్రతిపాదించడంతో పంత్‌కి ప్లేయింగ్ 11లో చోటు దక్కడం కష్టమే అని చెప్పొచ్చు. ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్‌లో గాయపడిన శ్రేయాస్ అయ్యర్ కోలుకున్నప్పటికీ బరువు తగ్గాడు అన్న కారణంతో పక్కనపెడతారు అనుకున్నారు కానీ.. అప్పటికి పూర్తి స్థాయి ఫిట్‌నెస్ సాధిస్తాడనే నమ్మకం ఉండటంతో అయ్యర్‌ను వైస్ కెప్టెన్‌గా ఎంపిక చేశారు. సౌతాఫ్రికా సిరీస్‌లో అయ్యర్ స్థానంలో జట్టులోకి వచ్చి సెంచరీ బాదిన రుతురాజ్ గైక్వాడ్ నిరాశే ఎదురైంది. ఇటీవల కాలంలో టీమిండియా వన్డే స్క్వాడ్‌లో ఆల్‌రౌండర్ కోటాలో చోటు సంపాదించుకుంటన్న నితీష్ కుమార్ రెడ్డికి బీసీసీఐ మరో అవకాశం ఇచ్చింది. టెస్టు, వన్డే స్క్వాడ్‌లో చోటు దక్కించుకుంటున్న నితీష్.. చెప్పుకోదగ్గ స్థాయిలో రాణించలేకపోయాడు. విజయ్ హజారే ట్రోఫీలో కూడా నితీష్ విఫలమయ్యాడు. న్యూజిలాండ్ సిరీస్‌లో రాణించకపోతే నితీష్‌కి అవకాశాలు సన్నగిల్లే ఛాన్స్ ఉంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లితో టాప్ ఆర్డర్ బలంగా ఉండటం ఓపెనర్‌గా గిల్, మిడిలార్డర్‌లో అయ్యర్, కేఎల్ రాహుల్ రాణిస్తుండటంతో దేవదత్ పడిక్కల్, రుతురాజ్ గైక్వాడ్ లాంటి ఆటగాళ్లకు అవకాశాలు దక్కలేదు. దేశవాళీ ట్రోఫీల్లో సక్సెస్ అయిన మొహమ్మద్ షమీకి ఛాన్స్ ఇస్తారనుకున్నా మళ్లీ మొండిచేయే మిగిలింది. సిరాజ్, హర్షిత్ రాణా, ప్రసిద్ధ్ కృష్ణ, అర్ష్‌దీప్ సింగ్‌కి ప్లేస్ దక్కింది. జనవరి 11 నుంచి 18వ తేదీ వరకు భారత్ న్యూజిలాండ్ మధ్య మూడు వన్డేల సిరీస్ జరగనుంది.



స్క్వాడ్ ఇదే.. శుభమన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లి, శ్రేయాస్ అయ్యర్ (వైస్ కెప్టెన్), కేఎల్ రాహుల్, రిషభ్ పంత్, నితీష్ కుమార్ రెడ్డి, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రాణా,

Printed and Published by B. Kalpana on behalf of Kalpana Publications.
Printed & Published at Flat No. 101, Sri Heights Apartment, Shilpi Colony, Pasumamula Road, Pedda Amberpet, Rangareddy- 50105. Editor: B. KALPANA, RNI Reg No. TGTEL/25/A4195.